నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12







సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

మధ్య పేజీల్లో..

# గులాబీ దూకుడు

## జోరుగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు

- హుస్నాబాద్, సిద్దిపేట, నారాయణఖేడ్‌లో సభలు పూర్తి
- ఈనెల 9న గజ్వేల్‌లో భారీ బహిరంగ సభ
- 15 నుంచి రెండో విడత సభల షెడ్యూల్ విడుదల
- బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ఉమ్మడి జిల్లాను చుట్టేస్తున్న మంత్రి హరీశ్‌రావు
- ఎప్పటికప్పుడు పార్టీ నేతలకు దిశానిర్దేశం
- ముమ్మరంగా సాగుతున్న అభ్యర్థుల ఇంటింటి ప్రచారం
- కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి
- ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆదరణ
- బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు
- గులాబీ దండులో రెట్టించిన ఉత్సాహం
- పత్తాలేని ప్రతిపక్షాలు.. క్యాడర్‌లో అయోమయం

**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)** జోరు మీదున్నది. అన్ని పార్టీలకన్నా ముందే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతున్నది. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజా ఆశ్వీరాద సభలు' గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భారీగా జనం తరలివచ్చి సీఎం కేసీఆర్ ప్రసంగాలను ఓపిగ్గా విన్నారు. సీఎం మాటలు, బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గ్రామాల్లో ప్రజలు చర్చకు పెడుతున్నారు. గతనెల 15న హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే హుస్నాబాద్, సిద్దిపేట, నారాయణఖేడ్‌లో సభలు ముగిశాయి. ఈనెల 15న మెదక్‌లో, 16న నర్సాపూర్‌లో, 18న జనగామ (చేర్యాల)లో, 23న జహీరాబాద్, పటాన్‌చెరులో, 26న దుబ్బాకలో, 27న అందోల్, సంగారెడ్డిలో, 28న గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ సభల్లో పాల్గొంటారు. సీఎం సభలు ఉమ్మడి మెదక్ జిల్లాను మొత్తం కవర్ చేయనున్నారు. సీఎం సభలు తమకు అనుకూలంగా మారనున్నదని బీఆర్ఎస్ అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం చేస్తుండడంతో క్యాడర్‌లో జోష్ నెలకొంది. మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే.. మా ఓటు సీఎం కేసీఆర్‌కే వేస్తాం... మంత్రి హరీశ్‌రావుకే మా మద్దతు అంటూ గ్రామాలు, పట్టణాల్లో అన్నివర్గాల ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని క్లీన్‌స్వీప్ చేసి సీఎం కేసీఆర్‌కు కానుక ఇచ్చేలా మంత్రి హరీశ్‌రావు పనిచేస్తున్నారు. ఇప్పటికీ అన్ని స్థానాలకు అభ్యర్థులు దొరకని విచిత్ర పరిస్థితులను కాంగ్రెస్, బీజేపీ ఎదుర్కొంటుండగా.. ఆ పార్టీల క్యాడర్‌లో అయోమయం నెలకొన్నది. *– సిద్దిపేట, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



గజ్వేల్ పట్టణ వ్యూ

- సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు
- రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం సొంతం
- తొమ్మిదేండ్లలో గణనీయమైన ప్రగతి
- వరుసగా మూడోసారి పోటీచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్
- నామమాత్రంగానే బీజేపీ,కాంగ్రెస్ పోటీ

## గజ్వేల్‌లో గెలిచిన పార్టీదే..

మధ్య పేజీల్లో..

# రాష్ట్రంలో అధికారం

### రాజకీయ చైతన్యం కలిగిన నియోజకవర్గం గజ్వేల్

**రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి** ప్రత్యేక స్థానం ఉంది. ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నది. నాటినుంచి ఇక్కడ ఇదే జరుగుతున్నది. గులాబీ అధినేత, సీఎం కేసీఆర్ ఇక్కడి నుంచి వరుసగా మూడోసారి అసెంబ్లీకి పోటీచేస్తున్నారు. దీంతో యావత్తు దేశం ఇటు వైపు చూస్తున్నది. 2014, 2018 సాధారణ ఎన్నికల్లో పోటీచేసిన కేసీఆర్ మంచి మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ సైతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్.. ఈ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే తలమానికంగా నిలిపారు. బీఆర్ఎస్‌కు అన్ని గ్రామాల్లో బలమైన క్యాడర్ ఉంది. ఒకప్పుడు ఎస్సీ రిజర్వుడు స్థానమైన గజ్వేల్ ప్రస్తుతం జనరల్ స్థానంగా ఉంది.

*– సిద్దిపేట, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

8

- భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలి
- ఓటువేసే ముందు ప్రజలు ఆలోచించాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ఎలక్షన్‌రెడ్డి, భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో భారీ ర్యాలీ, ఇంటింటి ప్రచారం

## గజ్వేల్‌లో కేసీఆర్‌కు

# భారీ మెజార్టీ ఖాయం



ఆదివారం కోనాయిపల్లి (పీటీ)లో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



పెంబర్తిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మంగళహారతులు పడుతున్న మహిళలు (ఫైల్)

- చేగుంట మండలంలో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- వాడవాడలా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటాం అంటున్న జనం

# కారు..జోరు

8



అనంతసాగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు